మెయిన్
# టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 8
సంచిక : 48
పేజీలు : 3
గురువారం 04.09.2025
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## దొంగ చేతికి తాళాలిచ్చిన సీఎం రేవంత్ రెడ్డి



**టి మీడియా,సెప్టెంబర్ 3,కరీంనగర్:** కాళేశ్వరం ప్రాజెక్ట్ అవకతవకలపై సీబీఐ వేయాలని తొలుత డిమాండ్ చేసింది తామేనని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. అయితే తమ డిమాండ్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండేళ్ల కాలయాపన చేశారని మండిపడ్డారు. బుధవారం కరీంనగర్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్ ఆధారంగా సీబీఐ విచారణ ఎలా చేస్తుందంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. కమిషన్ రిపోర్ట్ బీఆర్ఎస్ చేతిలో పెట్టి.. సీబీఐతో విచారణా అని ఆయన వ్యంగ్యంగా ప్రశ్నించారు. ఘోష్ కమిషన్ రిపోర్ట్ బీఆర్ఎస్‌కు ఇచ్చి.. దొంగ చేతికి సీఎం రేవంత్ రెడ్డి తాళాలు ఇచ్చారంటూ ఎద్దేవా చేశారు. కాళేశ్వరంలో అవినీతి జరిగిందంటూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బిడ్డ కవిత చెప్పిందని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ గుర్తు చేశారు.





# ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు లేదు

- బెండాలపాడులో సీఎం రేవంత్ ప్రారంభోత్సవాలు
- మీ కుటుంబ వివాదాల్లోకి లాగకండి
- చైతన్యవంతమైన ఖమ్మం

టి మీడియా, సెప్టెంబర్ 3, భద్రాద్రి కొత్తగూడెం : గత పదేళ్లపాటు పేదలకు ప్రభుత్వ ఇళ్లు దక్కలేదని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఏటా 2 లక్షల ఇళ్లు కట్టించినా పదేళ్లలో 20 లక్షల మందికి ఇళ్లు వచ్చేవని అభిప్రాయపడ్డారు. రెండు పడక గదుల ఇళ్లు అంటూ ప్రజలను మభ్యపెట్టి ఒక్క ఇళ్లు ఇవ్వలేదని ఆక్షేపించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కళ్లలో ఆనందం చూస్తున్నామని, సొంతిల్లు అనేది పేదవాడి జీవితకాల స్వప్నం అని సీఎం తెలిపారు. ఖమ్మం జిల్లా చాలా చైతన్యవంతమైనదని, తొలిదశ తెలంగాణ ఉద్యమం ఖమ్మం జిల్లా నుంచే మొదలైందని గుర్తుచేశారు. ప్రత్యేక తెలంగాణ కోసం ఖమ్మం గడ్డ మీద ఎన్నో ఉద్యమాలు జరిగాయన్న సీఎం రెండుపడక గదులు ఇల్లు వస్తుందనే ఆశతో పేద ప్రజలు పదేళ్ల పాటు ఎదురుచూశారని చెప్పారు. పదేళ్లలో ఏ పేదవాడికి సొంతింటి కల నేరవేరలేదు, రెండుపడక గదుల ఇల్లు దక్కలేదని అన్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండాలపాడులో ఇందిరమ్మ ఇళ్లను సీఎం రేవంత్? రెడ్డి ప్రారంభించారు. లబ్ధిదారులతో కలిసి గృహప్రవేశాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యేలు, ఎంపీలు తదితరులు ఉన్నారు. గృహప్రవేశం చేసిన లబ్ధిదారులకు సీఎం పట్టువస్త్రాలను అందజేశారు. అంతకుముందు బెండాలపాడులో ఇందిరమ్మ ఇళ్ల పైలాన్‌ను ఆవిష్కరించారు.







### ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు లేదు

ఇల్లులేని ప్రతి పేదవాడికి ఇస్తామని గతంలో వైఎస్ రాజశేఖర రెడ్డి ప్రకటించారని సీఎం రేవంత్? రెడ్డి గుర్తు చేశారు. రాష్ట్రంలో 2004 నుంచి 2014 మధ్య 22 లక్షల ఇందిరమ్మ ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం కట్టించిందని చెప్పారు. హనుమాన్ గుడి లేని ఊరు ఉండొచ్చు కానీ ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు లేదని పేర్కొన్నారు. గృహ, రెవెన్యూ శాఖను తన దగ్గర ఉంచుకునే అవకాశం ఉన్నా పొంగులేటి శ్రీనివాసరెడ్డికి అప్పగించినట్లు తెలిపారు. గృహ నిర్మాణశాఖను మంత్రి పొంగులేటి సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని ఆయనను సీఎం ప్రశంసించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమాన్ని మంత్రి పొంగులేటి విజయవంతం చేశారని, ఇందిరమ్మ ఇళ్లలోకి పేదలు ప్రవేశించినప్పుడు వచ్చే ఆనందం వెలకట్టలేనిదని సంతోషం వ్యక్తం చేశారు.

### పేదరికాన్ని రూపుమాపాలని

పేదల కష్టాలు తమకు తెలుసుకాబట్టే పేదరికాన్ని రూపుమాపాలని నిర్ణయించుకున్నామని సీఎం రేవంత్ తెలిపారు. రాష్ట్ర ప్రజలకు పదేళ్లపాటు కొత్త రేషన్‌కార్డులు అంటే ఏంటో తెలియలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే లక్షలాది రేషన్‌కార్డులు, ఇళ్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. మేము ఏ బియ్యం తింటున్నామో పేదలకూ అవే సన్నబియ్యం ఇస్తున్నామని అన్నారు.

### మీ కుటుంబ వివాదాల్లోకి మమ్మల్ని లాగకండి

గత ప్రభుత్వంలో రూ.లక్ష కోట్లు దోచుకున్నారని, అక్రమ సంపాదన వాళ్లకు ఏం సంతృప్తినిచ్చిందని సీఎం రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీని ప్రశ్నించారు. అవినీతి సొమ్ము పంపకాల్లో తేడాలు రావడం కుటుంబాల్లో చిచ్చుపెట్టిందని ఆయన అన్నారు. వాళ్లు, వాళ్లు కొట్లాడుకొని తమ మీదకు వస్తున్నారని, తమకు రేషన్‌కార్డులు, ఇళ్లు ఇచ్చే పని ఉందని, మీ కుటుంబ వివాదాల్లోకి మమ్మల్ని లాగకండని సీఎం సూచించారు. చచ్చిన పామును మళ్లీ తాను చంపాలా? మీ కుటుంబ పంచాయితీని పెద్ద మనిషి దగ్గరికి వెళ్లి పరిష్కరించుకోండని హితవు పలికారు. బీఆర్ఎస్ అనే కాలనాగును ప్రజలు బండరాయితో కొట్టి చంపారని తెలిపారు. టీవీ, పేపర్లు సంపాదించుకున్నారని, ఇప్పుడు వాటి కోసం కొట్లాడుకుంటున్నారన్న సీఎం అక్క, అన్న, చెల్లి, బావ ఒకరినొకరు పొడుచుకుంటున్నారని ఎద్దేవా చేశారు.

# మీ చుట్టూ ఏం జరుగుతుందో చూసుకోండి నాన్నా



- కల్వకుంట్ల కవిత
- ఎమ్మెల్సీ పదవికి రాజీనామా వెల్లడి
- హరీశ్‌రావు, సంతోష్‌ను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు

3లో..

# ఎన్‌కౌంటర్ అవుతారో... ప్రాణాలు కాపాడుకుంటారో

### ఛత్తీస్‌గఢ్ పోలీసు దళాలను సత్కరించిన అమిత్ షా



**టి మీడియా,సెప్టెంబర్ 3,ఢిల్లీ బ్యూరో** :నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలించే వరకు నరేంద్ర మోదీ ప్రభుత్వం విశ్రమించబోదని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా తెలిపారు. నక్సలైట్లు పోలీసుల ఎదుట లొంగిపోయి ప్రాణాలు నిలుపుకోవడమో లేదా భద్రతా బలగాలు చేతిలో హతమవ్వటమో తేల్చుకోవాలన్నారు. వారికి ఈ రెండే దారులు ఉన్నాయని తేల్చిచెప్పారు. ఆపరేషన్ బ్లాక్ ఫారెస్టును విజయవంతంగా పూర్తి చేసిన సీఆర్?పీఎఫ్, ఛత్తీస్‌గఢ్ పోలీసులు, కోబ్రా దళాలను కేంద్ర హెూంమంత్రి అమిత్? షా దిల్లీలో సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేసారు.ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్

మిగతా 3లో..

# ఉన్నత స్థానంలో పాలమూరు

### -సీఎం రేవంత్ రెడ్డి




**టి మీడియా, సెప్టెంబర్ 3,మహబూబ్‌నగర్ :**కరవు, కాటకాలతో అల్లాడుతున్న ఉమ్మడి పాలమూరు పేదరికాన్ని పరిశీలించడానికి విదేశాల నుంచి బృందాలు వచ్చే పరిస్థితి నుంచి జిల్లాను సమున్నత స్థానం లో నిలబెట్టడం తన నైతిక ధర్మమని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. దశాబ్దాల కరవు, వెనుకబాటుతనం, వలసల నుంచి బయటపడేందుకు ముఖ్యమంత్రి రూపంలో దక్కిన అవకాశాన్ని7 సద్వినియోగం చేసుకోవాలని,

మిగతా 2లో..

# తెలంగాణలో.. మరో నాలుగు రోజులు వర్షాలు

### -హెచ్చరించిన వాతావరణశాఖ..!



**టి మీడియా,సెప్టెంబర్ 3,హైదరాబాద్ బ్యూరో:**తెలంగాణలో రాగల నాలుగు రోజులు వర్షాలుంటాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం కొనసాగుతుందని.. ఉత్తర ఒడిశా తీరంలో కేంద్రీకృతమై ఉందని పేర్కొంది. ఉపరితల ఆవర్తనం సగటు సముద్రమట్టానికి 7.6 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి, ఎత్తుకు వెళ్లే కొద్దీ నైరుతి దిశగా వంగి ఉందని పేర్కొన్నారు. రాబోయే 24గంటల్లో ఉత్తర ఒడిశాను ఆనుకొని జార?ండ్, ఉత్తర ఛత్తీస్‌గఢ్ మీదుగా పశ్చిమ వాయువ దిశగా ప్రయాణించే అవకాశం ఉందని తెలిపింది.గురువారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు పడే అవకాశాలున్నాయని వివరించింది. శుక్రవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో వర్షాలు పడే అవకాశాలున్నాయని చెప్పింది.శనివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు పడే సూచనలున్నాయని చెప్పింది. ఆదివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వివరించింది.

# గంజాయి రవాణాలో.. గ్యాంగ్‌స్టర్

- అడ్డొస్తే హింసాత్మక చర్యలు
- పిల్లల, యువకులతో అక్రమ రవాణ



**టి మీడియా,సెప్టెంబర్ 3,హైదరాబాద్ బ్యూరో:**గంజాయి వ్యాపారంలో అతి ప్రమాదకరమైన ధోరణులు వెలుగులోకి వస్తున్నాయి. తమ దారికి అడ్డొస్తే ఆబ్కారీ, పోలీసుల సిబ్బందిపై హింసాత్మక చర్యలకు సైతం వెనకాడని రీతిలో అక్రమార్కులు సిద్ధమవు తున్నారు. ముంబయి, రాజస్థాన్?లోని నగరాల్లోనే ఉంటూ కొందరు గ్యాంగ్?స్టర్లు అమాయక ప్రజలను వినియోగిం చుకుంటూ అక్రమంగా గంజాయిని తరలిస్తూ తమ వ్యాపారాలను కొనసాగి స్తున్నారు. ఇటీవల పట్టుబడిన కేసులను క్షుణ్ణంగా పరిశీలిస్తే రెండు విషయాలు అర్థమవుతాయి. గంజాయి సరుకు తీసుకెళ్తూ మారణాయుధాలతో పట్టుబడటం ఒకటైతే, సరకు కొనుగోలు కేంద్రంలో మార్పులు రావటం మరో పరిణామంగా చెప్పవచ్చు .

ఆంధ్రా ఒడిశా గంజాయి వ్యాపారులు గతంలో సరకు కొనుగోలుకు ఆంధ్రప్రదేశ్?లోని సీలేరు, ఉమ్మడి విశాఖపట్నంలోని ఏజెన్సీ ప్రాంతాలను కేంద్రంగా చేసుకుని వ్యాపారాలు సాగించేవారు. ప్రస్తుతం అక్కడి ప్రభుత్వం గంజాయిపై గట్టి నిఘా పెట్టడంతో ఈ అక్రమార్కులు ఒడిశాలోని అటవీ ప్రాంతాలపై కన్నేశారు. ఆ రాష్ట్రంలోని చింతూరు, మల్కన్?గిరి జిల్లాల నుంచి అటవీ మార్గాల గుండా సరుకును తీసుకొచ్చి భద్రాచలం వంతెన మీదుగా గోదావరి దాటించి రాష్ట్రంలోనికి తీసుకు వస్తున్నారు.ఆపై భద్రాద్రి, ఖమ్మం జిల్లాల్లోని జాతీయ రహదారుల మీదుగా కాకుండా పల్లెల అనుసంధాన రహదారుల్లో రవాణా చేస్తూ హైదరాబాద్?, ముంబయి, రాజస్థాన్? వరకు చేరవేస్తూ కాసులు మూటగడుతున్నారు. పోలీసులు ఒక్సైజ్? శాఖలు తనిఖీలు నిర్వహిస్తున్నా వారి దందా ఆగటం లేదు.

పట్టుబడుతున్న నేరగాళ్లు గంజాయి రవాణాదారుల్లో గ్యాంగ్?స్టర్లు చిక్కుతున్నప్పటికీ వారి వద్ద మారణాయుధాలు ఉండటం ఆదోళన కలిగిస్తోంది. పాల్వంచ వద్ద్ ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన ఆబ్కారీ ఎన్?ఫోర్స్?మెంట్ బృందం ఆగస్టు 21న తనిఖీలు నిర్వహిస్తుండగా కారు, ఐషర్?లో 108 కిలోల గంజాయితోపాటు తొలిసారిగా ఒక పిస్తోలు, ఐదు రివాల్వర్లు, 40 బుల్లెట్లు, 12 ఖాతీ మ్యాగ్జిన్లు లభించాయి. అప్పడే ఆ ముగ్గురినీ అరెస్టు చేయగా మరొకరు పరారీలో ఉన్నారు. పట్టుబడిన వారిలో కేరళలోని కొచ్చికి చెందిన బిలాల్?పై 100కు పైగా కేసులున్నాయి. 28 సార్లు శిక్షలు అనుభవించాడు. మధ్యప్రదేశ్ లోని ఇందౌర్? నగరంలో మారణాయుధాలు కొనుగోలు చేసి కొచ్చికి తరలిస్తుండగా పట్టుబడ్డాడు. కనీసం లాఠీ లేని తాము ఇలాంటి పరిస్థితులను ఎదుర్కోవాల్సి రావటంపై ఎక్సైజ్? వర్గాల్లో ఆందోళన నెలకొంటోంది.

ఒడిశా నుంచి రాజస్థాన్?కు తరలిస్తూ :తాజాగా ఇద్దరు ఒడిశాకు చెందిన మహిళాలు గంజాయి తీసుకెల్తూ ఖమ్మంలోని శ్రీరామగిరి నగర్?లో పట్టుబడ్డారు. వీరు కిలోకు రూ.1000 చొప్పున తీసుకుని 20 కిలోలు హైదరాబాద్?కు తరలిస్తూ చిక్కారు. ఒడిశా నుంచి రాజస్థాన్?కు తరలిస్తూ రూ.2.12 కోట్ల విలువ చేసే 424.95 కిలోల గంజాయిని ఆగస్టు 22న టేకులపల్లి, సీసీఎస్? పోలీసులు పట్టుకున్నారు. గంజాయి తేవడానికి రూ.2 లక్షలకు ఒప్పందం చేసుకున్న రాజస్థాన్?లోని బిల్వర్? జిల్లాకు చెందిన నిందితులు అరెస్టయ్యారు. ప్రధాన నిందితులు దొరకలేదు. డబ్బు ఆశ చూపి సులువుగా డబ్బు సంపాదించవచ్చని ముంబయి గ్యాంగ్?స్టర్లు, అక్రమార్కులు దూరంగా ఉంటూ మహిళలు, పిల్లలు, యువకులకు డబ్బు ఆశ చూపించి అక్రమంగా గంజాయిని రవాణా చేయిస్తున్నారు. రవాణా చేస్తున్నవారు జైలుపాలౌతున్నారు. అయితే ఈ వ్యాపారాలు సాగించే గ్యాంగ్?స్టర్లు మాత్రం తప్పించుకుంటున్నారు. అక్రమార్కులు పంథా మార్చిన నేపథ్యంలో పోలీసుల సాయం తీసుకుని దాడులు జరుపుతున్నామని ఆబ్కారీ శాఖ ఉప కమిషనర్? జనార్ధన్?రెడ్డి తెలిపారు.

# ఉన్నత స్థానంలో... పాలమూరు

**ఉన్నత స్థానంలో పాలమూరు**

కరవు, కాటకాలతో అల్లాడుతున్న ఉమ్మడి పాలమూరు పేదరికాన్ని పరిశీలించడానికి విదేశాల నుంచి బృందాలు వచ్చే పరిస్థితి నుంచి జిల్లాను సమున్నత స్థానం లో నిలబెట్టడం తన నైతిక ధర్మమని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. దశాబ్దాల కరవు, వెనుకబాటుతనం, వలసల నుంచి బయటపడేందుకు ముఖ్యమంత్రి రూపంలో దక్కిన అవకాశాన్ని7 సద్వినియోగం చేసుకోవాలని, విద్య, నీటి పారుదల, ఉద్యోగ ఉపాధి రంగాల్లో ఉమ్మడి పాలమూరును ఉన్నత స్థానంలో నిలబెట్టాల్సిన అవసరం ఉందన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని వేముల గ్రామంలో ప్రఖ్యాత ఎస్‌జీడీ – కార్నింగ్ టెక్నాలజీస్ సంస్థ నిర్మించిన నూతన యూనిట్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రిమాట్లాడుతూ.. "రాబోయే రోజుల్లో మహబూబ్ నగర్ జిల్లాకు నూతన పరిశ్రమలకురాబోతున్నాయి. స్థానిక యువతకే కాదు, రాష్ట్రంలో చదువుకున్న నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ఈ జిల్లా వేదిక కాబోతోంది. పాలమూరు జిల్లా అంటే ఒకనాడు వలసలకు మారుపేరు. దేశంలో ఎక్కడ ఏమూలన ప్రాజెక్టులు కట్టినా వాటి నిర్మాణాల్లో పాలమూరు కూలీలు భాగస్వాములయ్యారు. విద్యావకాశాలు, నీటి వసతులు లేని కారణంగా పాలమూరు బిడ్డలు కూలీలుగా దేశం నలుమూలలకు వలసపోయేది. ఉమ్మడి రాష్ట్రంలో మంజూరైన పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల, కల్వకుర్తి ఎత్తిపోతల, జూరాల, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, బీమా వంటి ఏ ప్రాజెక్టులూ పూర్తికాలేదు. ఆనాడు సోనియా గాంధీ గారు పాలమూరు యూనివర్సిటీని మంజూరు చేసినా, దానికి ఇంజనీరింగ్ కాలేజీగానీ, లా కాలేజీ గానీ లేని కారణంగా అది పీజీ కాలేజీ స్థాయిలోనే మిగిలిపోయింది. హైదరాబాద్ రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రిగా బూర్గుల రామకృష్ణా రావు గారి తర్వాత 70 ఏండ్లకు మళ్లీ పాలమూరు బిడ్డ తెలంగాణ ముఖ్యమంత్రి అయ్యాడు. ఈనాటి అవకాశాన్ని



సద్వినియోగం చేసుకోవాలి. శశభిషలకు తావులేకుండా, జిల్లాకు బాసర తర్వాత రెండో ట్రిపుల్ ఐటీని ఈ జిల్లాలో ఏర్పాటు చేశాం. ఇంజనీరింగ్, లా, మెడికల్ కాలేజీ వచ్చినా, వెనుకబడిన ఈ ప్రాంతంలో, ఇక్కడి పేద పిల్లలకు అందుబాలోకి తేవాలని ప్రయత్నిస్తున్నాం. పాలమూరు జిల్లాలోని 14 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 14 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు మంజూరుచేశాం. మొదటి యంగ్ ఇండియా స్కూలుకు షాద్‌నగర్‌లోనే శిలాఫలకం వేశాం.

వలసలు పోయే మనం, మన తలరాతలను మార్చుకోవాలి. మన తలరాతను మార్చేది విద్య మాత్రమే. పాలమూరు జిల్లా నుంచి పిల్లలు విద్యా రంగంలో పైకి రావాలి. ఎదగాలంటే చదవాలి, చదవాలంటే వసతులు పెరగాలి. ఆ బాధ్యత నేను తీసుకుంటా. విద్యకు నిధులు అందించడంలో వెనుకడుగువేసేది లేదు.ఆ ప్రాజెక్టును ఇప్పుడు ముందుకు తీసకెళుతుంటే గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసులు వేసి అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. భూములు కోల్పోతున్న రైతులకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించాలి. మంత్రిగారు పది రోజులు టైమ్ తీసుకొని రైతులతో మాట్లాడాలి. భూమి కోల్పోయే ప్రతి రైతును పిలిచి మాట్లాడాలి. వారికి న్యాయం చేద్దాం. కలెక్టర్ ద్వారా అండర్ టేకింగ్ ఇప్పించాలి. పాలమూరు రైతాంగానికి నష్టం జరిగితే నాకు, నా మంత్రులు, ఎమ్మెల్యేలకు నష్టం జరిగినట్లే. మీకు న్యాయం చేసే బాధ్యత నాది. నారాయణపేట్, మహబూబ్‌నగర్ జిల్లాల కలెక్టర్లకు సూచన, రైతులను కార్యాలయాలకు పిలవడం కాదు. అధికారులే క్షేత్రస్థాయికి వెళ్లి రైతులను కలవాలి. రైతులతో మాట్లాడి ఒప్పించండి. మంచి నష్టపరిహారం ఇచ్చి ఒప్పించండి. నిధులకు ఇబ్బంది ఉన్నప్పటికీ పాలమూరు జిల్లా ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా నిధులు అందిస్తున్నాం. బ్రహ్మోస్ మిస్సైల్ ఇక్కడ ఉత్పత్తి చేస్తే, మన పిల్లలకు ఉద్యోగాలు వస్తాయి. రెసిడెన్షియల్ స్కూళ్లతోపాటు, ఏటీసీలు అందుబాటులోకి తెచ్చి, యువతకు నైపుణ్యాలు నేర్పిస్తున్నాం. పాలమూరు జిల్లాలోని14నియోజకవర్గాల్లో ఏటీసీలు ఉండాల్సిందే. తద్వారా యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలి.

పాలమూరు పేదరికాన్ని ప్రదర్శనగా చూపడం కాదు. ఇక్కడి అభివృద్ధిని, విద్యా సంస్థలను, సాగునీటి ప్రాజెక్టులను చూడటానికి విదేశీ బృందాలు రావాలి. ఇక్కడి పరిశ్రమలు స్థానికులకే కాదు, ఇతర రాష్ట్రాల వారికీ ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలి. ఈరోజు ఎస్‌జీడీ – కార్నింగ్ సంస్థ అమెరికా, జర్మనీ దేశాల జాయింట్ వెంచర్. ఇలాంటి సంస్థలు మరిన్ని ఈ ప్రాంతాని రావాలి. ఎయిర్ పోర్టుకు దగ్గరగా ఉన్న మహబూబ్‌నగర్ జిల్లాలో డ్రైపోర్టు ఏర్పాటును పరిగణలోకి తీసుకుంటాం. హైదరాబాద్ – బెంగళూరు డిఫెన్స్ కారిడార్‌గా తీర్చిదిద్దుదాం. పరిశ్రమల కోసం అందుబాటులో ఉన్న భూముల వివరాలు కలెక్టర్లు సేకరించి ఇస్తే, ఏ కొత్త పరిశ్రమ వచ్చినా పాలమూరులోనే నెలకొల్పే ప్రయత్నం చేస్తాను" అని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు , ధనసరి అనసూయ సీతక్క, వాకిటి శ్రీహరి , ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ జి. చిన్నారెడ్డి గారు, లోక్‌సభ సభ్యుడు డాక్టర్ మల్లు రవి, ఉమ్మడి జిల్లాకు చెందిన ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# గణనాథులని దర్శించుకున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



**టీ మీడియా, సెప్టెంబర్ 3,మేడ్చల్:**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ లోని పలు అసోసియేషన్ సభ్యులు ఏర్పాటు చేసిన గణనాథుని దర్శించుకున్న మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఈ సందర్భంగా వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ విగ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని వేడుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్ విష్ణు వర్ధన్ రెడ్డి, 125 డివిజన్ అధ్యక్షులు విజయ్ రామ్ రెడ్డి, సీనియర్ నాయకులు పోలీస్ గోవింద్ రెడ్డి, ధర్మా రెడ్డి, జిన్నారం వెంకటేష్, భాస్కర్ రెడ్డి, ఆకుల బాబు, నిజాంపేట్ మాజీ కోఆప్షన్ సభ్యులు అభిషేక్ రెడ్డి, వార్డు ప్రెసిడెంట్ మహిపాల్ రెడ్డి, స్థానిక నాయకులు, అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## టోర్నమెంట్ కు అభ్యర్థుల నుండి దరఖాస్తుల స్వీకరణ

**జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి ఓలేటి జ్యోతి**




**టి మీడియా సెప్టెంబర్ 3,మహబూబాబాద్:**ప్రభుత్వం ప్రతి సంవత్సరం నిర్వహించే అఖిల భారత సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్ లో భాగంగా 2025-26 సంవత్సరానికి గాను రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఆదేశాల మేరకు సివిల్ సర్వీసెస్ (ప్రభుత్వ ఉద్యోగులు), ఉద్యోగుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి ఓలేటి జ్యోతి నేడు ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ టోర్నమెంట్ లో పాల్గొనదలచిన వారు ఈ నెల 09, 10 తేదీలలో హైదరాబాద్ లో జరగనున్న రాష్ట్ర స్థాయి టోర్నమెంట్ లో పాల్గొని ఎంపిక కావలసి ఉంటుందని తెలిపారు. పురుషులు, మహిళల కు అథ్లెటిక్స్, క్రికెట్, చెస్, బాస్కెట్బాల్, షటిల్ బ్యాట్మెంటన్,, క్యారమ్, హాకీ, పవర్ లిఫ్టింగ్, స్విమ్మింగ్, టేబుల్ టెన్నిస్, వాలీబాల్, వెయిట్ లిఫ్టింగ్, బెస్ట్ ఫిజిక్, రెజ్లింగ్ గ్రీకో రోమన్, ఖో-ఖో, యోగ విభాగాలలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గల అన్ని శాఖల సివిల్ సర్వీసెస్ (ప్రభుత్వ ఉద్యోగులు)ఉద్యోగులు ఈ నెల 4వ తేదీ మధ్యాహ్నం 5 గంటల లోపు జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా యువజన క్రీడా శాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఇతర వివరాలకు 9440630681 నంబర్‌లి లో సంప్రదించచ్చని, ఆసక్తి గల సివిల్ సర్వీసెస్ ఉద్యగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## 7 న శ్రీశైలం గుడి మూసివేత

**టి మీడియా,సెప్టెంబర్ 3, శ్రీశైలం:**



ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీశైలంలోని భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయ ద్వారాలను ఈనెల 7వ తేదీ మధ్యాహ్నం 1.00 గంట నుంచి ఎనిమిదో తేదీ ఉదయం 5 గంటల వరకు మూసివేస్తున్నట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శ్రీనివాసరావు సోమవారం తెలిపారు. చంద్రగ్రహణం కారణంగా 7 వ తేది న స్వామి స్పర్శ దర్శనం పూర్తిగా నిలుపుదల చేసినట్టు ఆయన తెలిపారు. ఆలయంలోని అన్ని ఆర్జిత సేవలు, పరోక్ష సేవలు, ఆదిదంపతుల కళ్యాణోత్సవం పూర్తిగా నిలిపివేశారు. ఆరోజున అలంకార దర్శనం మాత్రమే భక్తులందరికీ అవకాశం . సాక్షి గణపతి, హఠ కేశ్వరం, పాల ధార, పంచదార, శిఖ రేశ్వరం, తదితర పరివారా ఆలయ ద్వారాలను కూడా మూసివేస్తారు. సెప్టెంబర్ 8 న ఉదయం ఐదు గంటలకు ఆలయ ద్వారాలను తెరిచి, ఆలయ శుద్ధి సంప్రోక్షణ జరిపించిన తర్వాత ప్రాతః కాలం పూజలు ప్రారంభిస్తారు. అనంతరం ఉదయం 7:30 గంటల నుంచి శ్రీ స్వామి అమ్మవార్ల కు మంగళ హారతులు జరిపిస్తారు. మంగళ హారతుల సమయం నుంచి అనగా ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 2.15 గంటల వరకు స్వామి అలంకార దర్శనం కల్పిస్తారు. సెప్టెంబర్ 8 వ తేదీ నాటికి ఆన్ లైన్ లో స్వామి స్పర్శ దర్శనం, , విరామ దర్శనం టికెట్లు పొందిన భక్తులకు మధ్యాహ్నం 2.15 గంటల నుంచి 4 గంటల వరకు శ్రీ స్వామి స్పర్శ దర్శనం కల్పిస్తారు. తిరిగి సాయంకాలం ఐదున్నర గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు అలంకార దర్శనాలు కొనసాగుతాయి.



## విద్యుత్ షాక్ తో రైతు మృతి



**టి మీడియా, సెప్టెంబర్ 3,ఎండ పల్లి:** విద్యుత్ షాక్ తగిలి రైతు మృతి చెందిన సంఘటన ఎండపల్లి మండలం మారేడుపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మారేడుపల్లి గ్రామానికి చెందిన లింగాల చిన్నయ్య,తండ్రి బాపు 60 మంగళవారంపొలానికి వెళ్లి వస్తానని ఇంట్లో చెప్పి వెళ్ళాడు రాత్రి అయినా తిరిగి రాకపోయేసరికి తెల్లవారుజామున తన కూతుర్లు పొలం వద్దకు వెళ్లి చుసేసరికి మృతి చెంది ఉన్నాడు. మృతుడు పొలానికి పందుల బెడదా ఉందని జెవైర్ తీగ కు కరెంట్ కనెక్షన్ ఇచ్చి ఆదే తీగకు తగిలి మృతి చెందాడు మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు బసంత్ నగర్ పోలీస్ లు సంఘటన స్థలానికి చేరుకొని పంచనామా చేసి కేసు నమోదు చేసుకొని పోస్టుమర్టన్ కొరకు పెద్దపల్లి కి తరలించారు. మృతునికి భార్య ఇద్దరు కూతుర్లు వున్నారు. చిన్నయ్య మృతి పట్ల గ్రామంలో విషాదఛాయాలు అలుముకున్నాయి.

## జడ్చర్ల రైల్వే స్టేషన్‌కు యూరియా

- 1500 మెట్రిక్ టన్నులు
- ఒకరోజు ముందే టోకెన్ల పంపిణీ

**టిమీడియా,సెప్టెంబర్ 3,మహబూబునగర్ బ్యూరో:**



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత కొంతకాలం నుంచి యూరియా కొరతతో రైతులు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో ఢిల్లీ నుంచి బుధవారం గూడ్స్ రైలు లో 15 వందల మెట్రిక్ టన్నుల యూరియా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాకు కేంద్ర ప్రభుత్వం సరఫరా చేసింది. ఢిల్లీ నుంచి గూడ్స్ రైల్లో వచ్చిన 1500 మెట్రిక్ టన్నుల యూరియాను మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ విజయవేందిర బోయి తో పాటు జడ్చర్ల శాసనసభ్యులు అనిరుద్దీన్ రెడ్డి తో కలిసి జడ్చర్ల రైల్వే స్టేషన్లో యూరియాను గూడ్స్ షెడ్డు కు తరలించారు. ఈ సందర్భంగా మహబూబ్ నగర్ కలెక్టర్ మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని నాగర్ కర్నూల్. నారాయణపేట. మహబూబ్నగర్ జిల్లాలకు మాత్రమే 1500 మెట్రిక్ టన్నుల యూరియా కేంద్ర ప్రభుత్వం సరఫరా చేసిందని తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లాకు 550 మెట్రిక్ టన్నులు. నారాయణపేట జిల్లాకు 300 మెట్రిక్ టన్నుల యూరియా. నాగర్ కర్నూల్ జిల్లాకు 650 మెట్రిక్ టన్నుల యూరియాను కేంద్ర ప్రభుత్వం సరఫరా చేసిందని తెలిపారు. వచ్చిన యూరియాను ఆయా జిల్లాల లోని మండలాలకు సంబంధిత వ్యవసాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో అవసరాన్ని బట్టి యురియాను సరఫరా చేయాలని ఆమె ఆదేశించారు. గత కొంతకాలం నుంచి రైతులు యూరియా కోసం ఇబ్బందులు పడుతున్న సందర్భంలో ప్రస్తుతం వచ్చిన 15 మెట్రిక్ టన్నుల యూరియా కొంత ఉపశమనం కలిగిస్తుందని కలెక్టర్ తెలిపారు. రాబోయే కొన్ని రోజుల్లో ఢిల్లీ నుంచి కేంద్ర ప్రభుత్వం రైతులకు పూర్తిస్థాయిలో యూరియా సరఫరా చేస్తుందని తెలిపారు. యూరియా కోసం రైతులు క్యూ లైన్ లలో 24 గంటలు నిలబడి ఒకరోజు ముందుగానే టోకెన్లు పొందుతూ యూరియా కోసం రైతులు పడుతున్న ఇబ్బందులు. అవస్థలు అంతా ఇంతా కాదు ఉదయం నాలుగు గంటలకే రైతులు యూరియా కోసం పడిగాపులు కాస్తూ సినిమా టికెట్ల మాదిరిగా రెండు రోజుల ముందు నుంచి యూరియా కేంద్రాల దగ్గర ఎక్కడ చూసినా బారులు తీరి కనిపిస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యం వల్లనే రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ప్రతి సంవత్సరం ఖరీఫ్. యాసంగి సీజన్లో రైతులకు యూరియాతోపాటు క్రిమిసంహారక మందులు పెట్టుబడుల కోసం బ్యాంకులు రుణాలు ఇవ్వకపోవడం అనేక ఇబ్బందుల వల్ల దేశానికి అన్నం పెట్టవలసిన రైతులు నరకం అనుభవిస్తున్నారు. అధికారంలో ఉన్న అధికార పార్టీ నాయకులు ప్రతిపక్ష పార్టీల నాయకుల మాటలు కోటలు దాటుతున్నాయని రైతుల సమస్యలు మాత్రం శాశ్వత పరిష్కారం చూపడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా యూరియా కొరత లేకుండా ప్రతి రైతుకు అందించాలని రైతురు డిమాండ్ చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి తెలంగాణ రాష్ట్రానికి ఇవ్వవలసిన యూరియాను వెంటనే విడుదల చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. రైతుల సమస్యలపై పోరాటాలు చేయవలసిన వామపక్ష పార్టీలు రైతు సంఘాల నాయకులు ఎక్కడ ఉన్నారని విమర్శలు వస్తున్నాయి.



## జీడీకే 1,3 ఇంక్లైన్ గణపతి మండలంలో కుంకుమపూజ..



**టీ మీడియా,సెప్టెంబర్ 3,రామగుండం ప్రతినిధి** :సింగరేణి ఆర్‌జీ1 ఏరియా పరిధిలోని జీడీకే 1,3ఇంక్లైన్‌లోని గణపతి మండపంలో బుధవారం కాంగ్రెస్ నాయకురాలు జనగామ స్వప్న ఆధ్వర్యంలో బుధవారం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్,మనాలీ ఠాకూర్ దంపతుల పేర్లపై ప్రత్యేకంగా కుంకుమ పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా జనగామ స్వప్న మాట్లాడుతూ... రామగుండం అభివృద్ధికి నిర్విరామంగా కృషి చేస్తున్న ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, మనాలీ ఠాకూర్ ఆయురారోగ్యాలతో,అష్ట ఐశ్వార్యాలతో ఉండాలని ఈ కుంకుమ పూజ నిర్వహించినట్టు తెలిపారు. అనంతరం 1ఇంక్లైన్ ఉద్యోగులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు,తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాల నూతన ఆఫీసును ప్రారంభించిన మాజీ కౌన్సిలర్

**టీ మీడియా, సెప్టెంబర్ 3, మేడ్చల్ దుండిగల్:**మున్సిపాలిటీ చర్చి గాగిలాపూర్ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన పాఠశాల ఆఫీసును బుధవారం రోజు చర్చి గాగిలాపూర్ 28వ వార్డు మాజీ కౌన్సిలర్ జోస్పిన్ సుధాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవంలో బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు సత్యనారాయణ, వేణు, రాజారెడ్డితో పాటు పాఠశాల హెడ్ మాస్టర్ కె.నాగరాజు టీచర్స్ స్టాఫ్ పి.కవిత టీచర్, ఎస్ జి టి మేఘమాల, ఎస్ జి టి థెరిసా, వివి మనీషా, వివి అనూష వివి టీచర్లు, విద్యార్థులు, పాల్గొన్నారు.



## ఏసీబీకి చిక్కిన పంచాయతీ సెక్రటరీ

**టి మీడియా,సెప్టెంబర్ 3,హాజీపూర్ :** ఇందిరమ్మ ఇంటి బిల్లు కోసం లంచం తీసుకుంటూ పంచాయతీ సెక్రటరీ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలం కర్ణమామిడి గ్రామపంచాయతీ సెక్రటరీ పక్కల వెంకటస్వామి ఇందిరమ్మ ఇల్లు మొదటి విడత బిల్లు కోసం ఆన్‌లైన్లో ఫోటోలు నమోదు చేసేందుకు లబ్ధిదారుడి వద్ద రూ. 30 వేల డిమాండ్ చేసి బుధవారం రూ. 20వేలు తీసుకున్నాడు. అక్కడే మాటువేసిన కరీంనగర్ ఏసీబీ డీఎస్పీ, ఆదిలాబాద్ ఇన్‌చార్జి డీఎస్పీ పి విజయ్ కుమార్ పట్టుకున్నారు.లంచం తీసుకుంటూ పట్టుబడిన పంచాయతీ కార్యదర్శి అక్కల వెంకటస్వామిని గ్రామపంచాయతీ కార్యాలయానికి తీసుకు వచ్చి విచారణ జరిపి అరెస్టు చేసి కరీంనగర్ తరలిస్తున్నట్లు డీఎస్పీ వెల్లడించారు. గురువారం ఏసీబీ కోర్టులో హాజరు పరుస్తామని తెలిపారు. డీఎస్పీ వెంట ఇన్‌స్పెక్టర్లు కిరణ్, తిరుపతి , పోలీస్ కానిస్టేబుల్ ఉన్నారు.



## లంచం తీసుకుంటూ పట్టుబడిన ఆర్‌ఐ

**టి మీడియా,సెప్టెంబర్ 3,నిజామాబాద్ :**మున్సిపల్ కార్పొరేషన్ పై అవినీతి నిరోధక శాఖ అధికారులు బుధవారం దాడులు నిర్వహించారు. మున్సిపల్ ఉద్యోగి తనను లంచం డిమాండ్ చేస్తున్నట్లుగా ఓ బాధితుడు ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశాడు. దీంతో ఏసీబీ డీఎస్పీ శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం పై దాడి చేశారు. ఆర్ ఐ ( రెవెన్యూ ఇన్స్పెక్టర్) గా నిజామాబాద్ జోన్ 2, జోన్4 పరిధిలో విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ చారి రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి వద్ద నుండి రూ.7 వేలు లంచం తీసుకోవడంతో అప్పటికే అక్కడ మాట వేసి ఉన్న అవినీతి నిరోధక శాఖ అధికారులు ఆర్‌ఐని రెడ్ హ్యాండ్ గా పట్టుకున్నారు.ప్రస్తుతం ఏసీబీ అధికారులు మున్సిపల్ కార్యాలయంలో ఇతర అధికారులు, ఉద్యోగుల నుంచి వివరాలు సేకరిస్తున్నారు. అయితే ఈరోజు ఏసీబీకి పట్టుబడిన సదరు ఆర్‌ఐ శ్రీనివాసచారి గతంలో బోధన్ మున్సిపల్ లో విధులు నిర్వహించేవాడు. అక్కడ విధులు నిర్వహించే సమయంలో సైతం సదరు ఉద్యోగి అక్కడ సైతం ఏసీబీకి పట్టుబడినట్లు సహా ఉద్యోగుల ద్వారా తెలిసింది.

# మీ చుట్టూ ఏం జరుగుతుందో చూసుకోండి నాన్నా



- కల్వకుంట్ల కవిత
- ఎమ్మెల్సీ పదవికి రాజీనామా వెల్లడి
- హరీశ్‌రావు, సంతోష్‌ను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు

**టి మీడియా, సెప్టెంబర్ 3, హైదరాబాద్ బ్యూరో:** బీఆర్ఎస్‌లోని కొందరు నాయకులు తనపై పనిగట్టుకుని దుష్ప్రచారం చేశారని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎంపీ సంతోష్‌ను ఉద్దేశించి ఆమె ఈ సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ చేసిన నేపథ్యంలో కవిత హైదరాబాద్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తున్నట్లు కవిత ప్రకటించారు. పార్టీలో ఉంటూ కేవలం డబ్బు సంపాదించుకోవాలనే ఆలోచన ఉన్నవాళ్లు, వ్యక్తిగత లబ్ధి పొందాలనుకునే వాళ్లు తాము ముగ్గురం కలిసి ఉండకూడదని ఇలా కుట్రలు చేశారని కవిత సంచలన ఆరోపణలు చేశారు. "మా కుటుంబం బాగుండొద్దు, మేం విడిపోతేనే వాళ్లకు అధికారం వస్తుంది. నేను, నాన్న, అన్న కలిసి ఉండటం చాలా మందికి అసలు ఇష్టం లేదు. దీనిలో భాగంగా మొదటిగా పార్టీ నుంచి నన్ను బయటకు పంపించారు. అదిక్కడితో ఆగదు. నాన్నా మీ చుట్టూ ఏం జరుగుతుందో ఓ సారి చూసుకోండి. రేపటి రోజున ఇదే ప్రమాదం రామన్న (కేటీఆర్)కు, మీకూ పొంచి ఉంది. భారత రాష్ట్ర సమితిని హస్తగతం చేసుకునే కుట్రలో భాగంగానే నన్ను బయటకు పంపించారు" అని కవిత మాట్లాడారు. అవన్నీ పార్టీ వ్యతిరేక కార్యక్రమాలా? : తనపై అక్రమ కేసులు పెట్టి జైలులో ఐదున్నర నెలలు ఉండి వచ్చాక గతేడాది నవంబర్ 23 నుంచి ప్రజాక్షేత్రంలో ఎన్నో కార్యక్రమాలు చేపట్టానని ఎమ్మెల్సీ కవిత తెలిపారు. బీసీ రిజర్వేషన్లు, గురుకులాలు, మహిళలకు రూ.2500 ఆర్థిక సాయం అందించాలని పోస్ట్ కార్డుల ఉద్యమం చేశామన్నారు. తెలంగాణ తల్లి స్వరూపాన్ని మార్చినపుడు గళమెత్తినట్లు కవిత చెప్పారు. బనకచర్ల, భద్రాచలం సమీపంలోని ముంపు గ్రామాల అంశాలపై రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించామని, సీఎం రేవంత్? రెడ్డి సొంత జిల్లాలో భూనిర్వాసితులకు అండగా ఉన్నామని వివరించారు. 47 నియోజకవర్గాల్లో పార్టీ కార్యకర్తలను కలుపుకొని గులాబీ కండువాలు వేసుకుని అనేక ప్రజాసమస్యలపై మాట్లాడామని ఇవన్నీ పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు ఎలా అవుతాయని ఆమె ప్రశ్నల వర్షం కురిపించారు.

ఈ అంశంపై బీఆర్ఎస్? పెద్దలు, అధిష్ఠానం పునరాలోచన చేయాలన్నారు.

### రాజీనామాను ఆమోదించండి

**శాసనమండలి సభ్యత్వానికి కల్వకుంట్ల కవిత రాజీనామా చేసిన అనంతరం జాగృతి నాయకులు ఆ లేఖను మండలి ఛైర్మన్‌కు అందజేశారు. మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డితో కవిత ఫోన్‌లో మాట్లాడారు. తన రాజీనామా ఆమోదించాలని కోరారు. అందుబాటులో లేనని, రేపు మరోసారి మాట్లాడి నిర్ణయం తీసుకుంటానని ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు.**

### హరీశ్‌రావు, సంతోష్ ఇళ్లల్లో బంగారం ఉంటే

కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా బీసీల అంశంపై మాట్లాడుతుంటే పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడుతున్నట్లు చిలువలు పలువలుగా తనపై సోషల్? మీడియాలో ప్రచారం చేశారని కవిత మండిపడ్డారు. సామాజిక తెలంగాణ బీఆర్?ఎస్?కు అవసరం లేదా? కేవలం భౌగోళిక తెలంగాణ వస్తే సరిపోతుందా? బంగారు తెలంగాణ అంటే మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎంపీ సంతోష్ ఇళ్లల్లో బంగారం ఉంటే అవుతుందా? సమాజంలో ప్రతి ఒక్కరూ బాగుంటేనే బంగారు తెలంగాణ సాధ్యం అవుతుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, హరీశ్‌రావు ఒకే విమానంలో ప్రయాణించారా? లేదా? అనే విషయం చెప్పాలి. సంతోష్ రావు, హరీశ్‌రావు గ్యాంగ్‌లు బీఆర్?ఎస్?కు పట్టిన జలగలని, వాళ్లిద్దరూ మా మంచి కోరుకునే వారు కాదని కవిత అన్నారు. హరీశ్, సంతోష్ అవినీతి వల్లే కేసీఆర్‌కు ప్రస్తుతం కాళేశ్వరం సీబీఐ మరక అంటిందని వాపోయారు. గతంలో టీఆర్?ఎస్? పార్టీకి ఒక్క క్షణం చెడ్డపేరు రాగానే హరీశ్‌రావు వెళ్లి వైఎస్ రాజశేఖర్‌రెడ్డిని కలవలేదా? అని ఆయన ట్రబుల్ షుటర్ కాదు బబుల్ షుటర్ అని విమర్శనాస్త్రాలు సంధించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీతో మాట్లాడి రెండో అభ్యర్థిని పెట్టాలని హరీశ్ రావు ప్రతిపాదించారని, ఓ బీజేపీ ఎమ్మెల్యే తనకు ఫోన్ చేసి చెబితే కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లినట్లు ఆమె తెలిపారు. హరీశ్‌రావు ట్రబుల్ క్రియేట్ చేసి పరిష్కరించినట్లు డ్రామా చేస్తారని, 2018 ఎన్నికల్లో 25 మంది ఎమ్మెల్యేలకు హరీశ్ రావు సోంతంగా ఫండింగ్? ఇచ్చారని ఆ డబ్బు కాళేశ్వరం అవినీతిది కాదా? ప్రశ్నించారు. దుబ్బాక, హుజురాబాద్‌లో బీఆర్ఎస్? పార్టీ ఓటమికి ఆయనే కారణమని హరీశ్‌రావు నక్క జిత్తులను గమనించాలని ఆమె అన్నారు.

# ఎన్‌కౌంటర్ అవుతారో... ప్రాణాలు కాపాడుకుంటారో

సమయంలో జవాన్లు ప్రదర్శించిన ధైర్యం, పరాక్రమం నక్సల్ వ్యతిరేక కార్యకలాపాల చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయంగా గుర్తుండిపోతుందని అమిత్ షా కొనియాడారు. వేడి, ప్రత్యేక భౌగోళిక పరిస్థితులు, మందుపాతరల ప్రమాదాలను లెక్కచేయకుండా కర్రెగుట్టలో భద్రతా బలగాలు మావోయిస్టుల బేస్ క్యాంపును విజయవంతంగా ధ్వంసం చేశాయిని ప్రశంసించారు. వెనుకబడిన ప్రాంతాలలో పాఠశాలలు, ఆస్పత్రుల నిర్మాణాలను అడ్డుకొని మావోయిస్టులు గిరిజనులకు తీవ్ర నష్టం కలిగించారని అమిత్ షా మండిపడ్డారు. నక్సల్స్ వ్యతిరేక ఆపరేషన్ల ద్వారా 6.5 కోట్ల మంది జీవితాల్లో కొత్త వెలుగులు నింపామని చెప్పారు. వచ్చే ఏడాది మార్చి 31 నాటికి దేశంలో నక్సల్స్‌ను నిర్మూలించేందుకు కట్టుబడి ఉన్నామని అమిత్ షా పునరుద్ఘాటించారు.

**21 ఎన్‌కౌంటర్లు**

నక్సల్స్ ఏరివేత కోసం ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ బ్లాక్ ఫారెస్టును చేపట్టింది. ఈ ఆపరేషన్‌లో మావోయిస్టు అగ్రనాయకులు సహా అనేక మంది హతమయ్యారు. భద్రతా దళాలు మొత్తం 31మంది నక్సలైట్లను హతమార్చినట్లు అధికారులు తెలిపారు. దాదాపు 21 రోజులు పాటు జరిగిన భారీ ఆపరేషన్?లో దాదాపు 20,000మంది సిబ్బంది పాల్గొన్నారు. చత్తీస్?గఢ్? పోలీసులు, సీఆపీఎఫ్? సిబ్బంది ఉన్నారు. మే 11న ఆపరేషన్?ను విరమించుకున్నాం. ఈ భారీ ఆపరేషన్?లో మొత్తం 21 ఎన్?కౌంటర్లు జరిగాయి. 16మంది మహిళ కేడర్స్?తో సహా 31మంది మావోయిస్టులు మరణించారు. వారి నుంచి ఆటోమేటిక్, సెమీ ఆటోమేటిక్ సహా 35 ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు.

ఇటీవల ఛత్తీస్‌గఢ్‌లో పెద్దఎత్తున మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. బీజాపూర్, నారాయణపుర్, సుక్మా, కాంకేర్, దంతేవాడ జిల్లాల్లో 67 మంది మావోయిస్టులు ఆయుధాలు వీడారు. వారిలో 49 మందిపై 2 కోట్ల 27 లక్షల రూపాయల రివార్డు ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. బస్తర్ ఐజీ సుందర్ రాజ్ ఎదుట 25 మంది లొంగిపోగా వారికి ప్రోత్సాహకంగా 50 వేల రూపాయల చొప్పున చెక్కులు అందజేశారు. దంతేవాడలో 15 మంది, కాంకేర్‌లో 13, నారాయణపూర్‌లో ఎనిమిది మంది, సుక్మా ఎస్?పీ ఎదుట ఐదుగురు మావోయిస్టులు లొంగిపోయారు. వారిలో కమాండర్ కమలేశ్ ఉన్నట్లు ఎస్పీ వెల్లడించారు. కాగా మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్లు ముమ్మరం చేయడం వల్ల నక్సల్స్ కార్యకలాపాలు పూర్తిగా తగ్గిపోతున్నట్లు అధికారులు తెలిపారు. 2024 నుంచి ఇప్పటివరకు బీజాపూర్ జిల్లాలో జరిగిన వివిధ ఎన్‌కౌంటర్‌లలో 185 మంది మావోయిస్టులు మరణించారని, 803 మంది అరెస్టు కాగా 431 మంది లొంగిపోయారని పేర్కొన్నారు.

# గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తుల అరెస్ట్

**-2 సెల్ ఫోన్ లు స్వాధీనం**





**టీ మీడియా,సెప్టెంబర్ 3,రామగుండం ప్రతినిధి :**గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అడ్డగుంటపల్లి సిరి ఫంక్షన్ హాల్ వెనుక గల చెట్ల పొదల ప్రాంతంలో ఇద్దరు వ్యక్తులు గంజాయి అక్రమ రవాణా చేస్తున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు.ఎస్ఐ రమేష్,సిబ్బంది తో కలిసి 1కిలో 220 గ్రాములు డ్రై గంజాయి పట్టుకొని వారిని అదుపులోకి తీసుకోని అనంతరం అక్కడ ఉన్న ఇద్దరినీ విచారించగ వారి పేర్లు శ్రీనివాస్,అభినవ్ అని తెలిపి తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదగించాలనే దురుదేశ్యంతో అమ్ముతానని తెలపడం జరిగింది.అనంతరం పోలీస్ స్టేషన్ తరలించి కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపండం జరుగుతుంది అని గోదావరిఖని ఏసీపీ ఎం రమేష్ తెలిపారు.అభినవ్ వర్ధన్ కొత్తగూడానికి చెందిన వ్యక్తి ఇతను ఆటో డ్రైవర్ గా పనిచేస్తూ వచ్చిన డబ్బులు జల్సాలకు సరిపోక గంజాయి అమ్మితే ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చు అనే ఉద్దేశంతో గంజాయి అక్రమ రవాణా కు పాల్పడుతున్నాడు.అభి అనే వ్యక్తి కూడ గతంలో రెండు మూడు సార్లు గంజాయి తీసుకొచ్చి హైదరాబాదులో,తనకు తెలిసిన ఇతర ప్రాంతాలలో అమ్మి సులభంగా డబ్బులు సంపాదించాలని ఉద్దేశంతో గంజాయ్ అక్రమ రవాణా చేసేవాడు.ఇదే క్రమంలో గోదావరిఖని చెందిన శ్రీనివాసు వల్ల అక్క కొత్తగూడెంలో ఉండగా అక్కడికి వెళ్లిన సమయంలో అబినవ్ తో పరిచయం ఏర్పడింది.ఈ పరిచయం కాస్త స్నేహం గా మారి గంజాయి అక్రమ రవాణాకి ఇద్దరు ఒకటి అయ్యారు.ఇద్దరికీ గంజాయి అలవాటు ఉండటం వల్ల ఇద్దరు కలిసి తాగేవారు.అభినవ్ గోదావరి అవతల సీలేరు నుండి గుర్తుతెలియని వ్యక్తులు వద్ద గంజాయి తీసుకుని రాగా వారి దగ్గర నుండి తక్కువ ధరకి కొని ఎక్కువ ధరకు చిన్నచిన్న ప్యాకెట్లుగా చేసి అమ్ముదావని ఉద్దేశ్యం తో శ్రీనివాస్ మొదటగా 250 గ్రాములు గంజాయి తీసుకువచ్చి ఒక వ్యక్తి తో అమ్మినాడు.అదే క్రమంలో శ్రీనివాస్ కూడా అభితో గోదావరిఖనిలో గంజాయికి మంచి డిమాండ్ ఉందని అమ్మితే ఎక్కువ డబ్బులు వస్తాయని గంజాయి తీసుకొని వచ్చి గోదావరిఖనిలో అమ్మేవాడు.అభినవ్ గతంలో కూడా వచ్చి అప్పుడప్పుడు శ్రీనివాస్ కు గంజాయి సరఫరా చేసినాడు.ఈ క్రమంలో శ్రీనివాస్ గోదావరిఖని పోలీస్ స్టేషన్ పరిధిలో గణేష్ నిమజ్జనం ఉంది కాబట్టి ఈ ప్రాంతంలోని యువతకు గంజాయి అమ్మినట్లయితే ఎక్కువ డబ్బులు వస్తాయని ఉద్దేశంతో శ్రీనివాస్ అభినవ్ కి ఫోన్ చేసి ఒక కిలో గంజాయి కావాలని అట్టి కిలోకి 15000 వేలకు మాట్లాడి 5000 డబ్బులు ఇచ్చి మిగతావి గాంజాయ్ తీసుకు వచ్చినాక ఇస్తాను అని చెప్పగా అభినవ్ భద్రాచలం గోదావరి ఒడ్డు అటవీ ప్రాంతం నుండి ఒక కిలో గంజాయి పట్టుకుని రాగా నమ్మదగిన సమాచారం మేరకు గోదావరిఖని వన్ టౌన్ పోలీసులు పట్టుకోవడం జరిగింది.గంజాయ్ అమ్మే నిందితులను చాకచక్యంగా పట్టుకున్న ఎస్ఐ రమేష్, అనూష,క్రైమ్ పార్టీ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ రమేష్ శ్రీనివాస్ సదానందం,కానిస్టేబుల్స్ రమేష్,మధుకర్ మధుసూదన్ లను ఏసిపి అభినందించారు.



### గణేష్ నిమజ్జనోత్సవానికి

# పకడ్బంది చర్యలు

- సిసి కెమెరాలు నిఘా
- పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా



**టీ మీడియా,సెప్టెంబర్ 3,పెద్దపల్లి:**గణేశ్ నవరాత్రులు ముగించుకొని రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ పెద్దపల్లి వివిధ ప్రాంతాల వద్ద నిమజ్జనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా, ఎలాంటి అవాంచనియా సంఘటనలు, ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన భద్రత,బందోబస్త్ ఏర్పాట్లు చేయడం జరిగిందని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషర్ ఝా తెలిపారు.బుధవారం పెద్దపల్లి పట్టణం మినీ ట్యాంక్ బండ్ ఎల్లమ్మ చెరువు వద్ద నిమజ్జనం జరిగే ప్రదేశాలను,నిమజ్జన శోభయాత్ర జరిగే రూట్ ను పోలీస్ కమీషనర్ పెద్దపల్లి కరుణాకర్,ఇతర ప్రభుత్వ శాఖ ల అధికారులతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ...నిమజ్జన సమయంలో పోలీసు వారి యొక్క సూచనలకు అనుగుణముగా నిర్వాహకులు,ఉత్సవ కమిటీ సభ్యులు నడుచుకొని ప్రశాంతముగా నిమజ్జన కార్యక్రమం పూర్తయ్యేలా సహాయ సహకారాలు అందించాలని కోరారు.పోలీసు శాఖ భారీ బందోబస్తు ఏర్పాటు చేసి, పోలీసు పికెట్లు,ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో రోడ్ల మరమ్మత్తు,ఫ్లడ్ లైట్లు, క్రేన్లు,మంచినీటి వసతి ఏర్పాటు చేశామని, నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో గజ ఈతగాళ్ల అందుబాటులో ఉంటారన్నారు.ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లను చేయడం జరిగింది అన్నారు.అన్ని ప్రాంతాలలో సీసీ కెమెరాల పర్యవేక్షణలో గణేష్ నిమజ్జన ఊరేగింపు ఉంటుందన్నారు.నిమజ్జన శోభాయాత్ర రూట్,ట్రాఫిక్ డైవర్షన్లకు కి సంబందించిన రూట్ మ్యాప్ ఫ్లెక్సీ లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.గణేష్ ఉత్సవ కమిటీలు త్వరితగతిన పూజలు ముగించి వెలుతురు ఉండగానే తమ విగ్రహాలను జాగ్రత్తగా తరలించాలని ఊరేగింపులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని చిన్న పిల్లలు మహిళలు శోభ యాత్ర లో పాల్గొంటే ప్రమాదాలు జరగకుండా చూడాలని అలాగే ట్రాక్టర్ల, లారీల పై,ఇతర వాహనాలపై వచ్చే చిన్నారులు జాగ్రత్తగా ప్రయాణించాలని కాళ్లు చేతులు క్రిందకు వేలాడస్తు ప్రయాణం సాగించవద్దని పొరపాటున కాలుజారి పడిపోతే ప్రమాదం సంభవిస్తుందని అన్నారు. నిమజ్జనం సమయంలో, క్రేన్ సహాయంతో నిమజ్జనం చేసే సమయంలో యువత చిన్నారులు మహిళలు అప్రమత్తంగా ఉండాలని సహాయకులు అందుబాటులో ఉండాలని అన్నారు.నిమజ్జనం సందర్భంగా ఊరేగింపు సమయంలో డీజేలు, బాణాసంచా కాల్చడం వంటివి నిషేధమని సూచించారు.నిమజ్జనానికి వస్తున్న భక్తులకు ఏలాంటి అసౌకర్యాలు కలగకుండా రద్దీగా ఉండే ప్రదేశాలలో ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవడం జరిగింది అన్నారు.ముఖ్యంగా ఉత్సవ కమిటీ సభ్యులు బాధ్యతగా నియమ నిబంధనలను పాటిస్తూ పోలీసు వారి సూచనలను పాటించాలని కోరారు. చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.భక్తిశ్రద్ధలతో నవరాత్రులను ముగించుకొని ఆఖరున జరిగే నిమజ్జన కార్యక్రమాన్ని మత సామరస్యంతో,శాంతియుత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.సీపీ వెంట పెద్దపల్లి డీసీపీ కరుణాకర్ పెద్దపల్లి ఏసీపీ జి.కృష్ణ,పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్,ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, పెద్దపల్లి ఎస్ఐ.లక్ష్మణ్, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.


## సమాచారం కోసం

**టి మీడియా పెళ్లి పందిరి విభాగం వద్ద 2000 ల కు పైగా బ్రాహ్మణ వధువు,వరులు వివరాలు (అన్ని శాఖలు,అన్ని రకాల వృత్తులు/విదేశీ) ఉన్నాయి. వివరాలు కావాల్సిన వారు సంప్రదించండి.**

**ఇంచార్జ్ పెళ్లి పందిరి: 7382990365, 8919710365.**

**నోట్: కులాంతర వివాహలు పట్ల ఆసక్తి ఉన్న బ్రాహ్మణులు కూడా సంప్రదించ వచ్చు.**

**గమనిక : ఎటువంటి ఉచిత సేవలు లేవు.ప్రతీ సేవకు ఛార్జ్ చెల్లించి, సంస్థ నుండి రసీదు పొందండి.**


## ఉపాధ్యాయ దినోత్సవం

ఎలాంటి లాభాపేక్ష లేకుండా విద్యార్థులను
మంచి మార్గంలో నడిపించే వ్యక్తి ఆచార్యులె
భావి భారత పౌరులగా తీర్చిదిద్దేది ఆచార్యులె
జ్ఞానవంతులయ్యేలా వెలుగు అక్షరాలు
విద్యార్థుల మదిలో నింపి దిక్సూచిలా
గమ్యస్థానం వైపు నడిపిస్తారు
మబ్బులను తొలగించే సూర్యకిరణం తానయి
నడిపిస్తారు
పసిడి జీవితాన్ని అక్షరాల లోకంలోకి చేర్చే
బాటసారి
విద్యార్థుల భవిష్యత్తును అంచనా వేసి
బంగారు భవితకు బాటలు వేసే బాటసారి
సమాజం అవినీతి రహితంగా మారడానికి
కృషిచేసే
కృషీవలుడు
శిష్యులకు వెలుగినివ్వడం కోసం తనను తాను
అర్పించుకునే వ్యక్తి ఉపాధ్యాయుడు
తన జీవితంలో కొన్ని వేల మంది విద్యార్థుల
జీవితాలను తీర్చిదిద్దుతారు
తన జీవితంలో మాత్రం ఎక్కడ వేసిన గొంగళి
అక్కడే అన్నట్లు అలాగే వుండిపోతారు
నేను ఒక ఉపాధ్యాయురాలుగా పనిచేసిన
అనుభవంతో చెపుతున్నా ఏ గురువు గురుదక్షిణ
అడగడు మీరు గొప్పవారు కావడమే మీరు మాకు
ఇచ్చే నిజమైన గురుదక్షిణ.
ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ
శుభాకాంక్షలు


**రచన :**
**మంజుల పత్తిపాటి**
**మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్**
**యాదాద్రి భువనగిరి జిల్లా**
**తెలంగాణ రాష్ట్రం**
**చరవాణి**
**9347042218**




# సరిపడా యూరియాను సరఫరా చేయాలి

**-సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర**

**టీ మీడియా సెప్టెంబరు 4 పెబ్బేరు :**పెబ్బేరు మండలంలో తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా లో సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్ జక్కుల వెంకటయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దిగుమతి సుంకాన్ని 11 శాతానికి తగ్గించడము ఖండిస్తూ ఈరోజు పెబ్బేరు తహసిల్దార్ ను డిమాండ్ చేస్తూ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఇతర దేశాలలో పండించిన పత్తిని మన దేశంలో అమ్ముకోవడానికి దిగుమతి సుంకాన్ని తగ్గించడం పట్ల కేంద్ర ప్రభుత్వం మన దేశ రైతులపై కేంద్ర ప్రభుత్వం కక్షగట్టి మన రైతులు నష్టపోయే విధంగా కేంద్ర ప్రభుత్వము అమలు చేస్తున్నది. మన దేశ పత్తి రైతులు గిట్టుబాటు ధరలు లేక ఇప్పటికే ఆత్మహత్యలు చేసుకుంటే మన బీజేపీ ప్రభుత్వం మన పంటలకు గిట్టుబాటు ధరలు ఇవ్వకుండా ఇతర దేశాల్లో పండించే పంటలను మన దేశాల్లో అమ్ముకోవడానికి దిగుమతి సుంకాన్ని తగ్గించడం పట్ల సంయుక్త కిసాన్ మోర్చా తీవ్రంగా ఖండిస్తున్నది వెంటనే దిగుమతి సుఖాన్ని యధావిధిగా చేయాలని డిమాండ్ చేస్తున్నాం పత్తి పంటకు కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ 10,075 లు నిర్ణయించాలి సంపూర్ణ రుణమాఫీ చేయాలి రైతు ఆత్మహత్య బాధిత కుటుంబాలకు 25 లక్షల పరిహారం ఇవ్వాలి తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం తగినంత యూరియాను పంపకుండా సగం, సగం పంపించడం వల్ల రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడింది కనుక వెంటనే సరిపడా యూరియాను కేంద్ర ప్రభుత్వం పంపించాలని సంయుక్త కిసాన్ మోర్చా డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలోసిపిఐ పెబ్బేరు మండల కార్యదర్శి సహదేవు మండల సిపిఐ నాయకులు శాంతమూర్తి, పెద్ద మౌలాలి నరసింహ ఎరుకల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎలుగు మాను బలరాం కేశవర్ధన్ నాయుడు మైనద్దీన్ వెంకటయ్య జయంత్ బ్రహ్మ తదితర రైతులు పాల్గొన్నారు.







### సైబర్ మోసాల పట్ల

# అప్రమత్తంగా ఉండాలి

**సీఐ శ్రీ రాంనరసింహారెడ్డి**



**టి మీడియా,సెప్టెంబర్ 3,ధర్మపురి ప్రతినిధి:**సీఐ రాంనర్సింహా రెడ్డి ఆధ్వర్యంలోధర్మపురి పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలోని విద్యార్థులకుసిఐరాంనర్సింహారెడ్డి సైబర్నేరాలపట్ల అవగాహనాకార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో సీఐరాంనరసింహారెడ్డి మాట్లాడుతూ,విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరాల ఉచ్చులో ఎక్కువగా యువత మోసపోతున్నారు అని,విద్యార్తులు సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని,తెలియని వ్యక్తులకు వ్యక్తిగత సమాచారాన్ని ఇవ్వరాదని ,మొబైల్ ఫోన్లలో ఆకర్షణీయమైన ప్రకటనలు చూసి అత్యాశతో సైబర్ నేరగాళ్ల వలలోపడకూడదని,లాటరీ బహుమతులు మల్టీ లెవల్ మార్కెటింగ్,క్రిప్టో కరెన్సీ,డిజిటల్ అరెస్ట్ వంటి మోసాలకు లోనుకాకుండా అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరానికి గురైనప్పుడు వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని అలా చేయడం వల్ల పోయిన డబ్బును రికవరీ చేయవచ్చని తెలిపారు .ఈ కార్యక్రమంలో ధర్మపురి ఎస్ఐ శ్రీ ఉదయ్ కుమార్, కస్తూర్బా గాంధీ విద్యాలయంప్రధానోపాధ్యాయురాలు అరుణ,వైస్ ప్రిన్సిపాల్ మిత్ర,పోలీస్ సిబ్బందినరేష్,ముస్తఫా,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.